## అధ్యాయము 12

# అపవిత్రత మరియు పిల్లలను కనుట

వివిధ జీవులకు సంబంధించి అపవిత్రత యొక్క పరిమాణాలను గూర్చి అనుసంధించిన తరువాత, యెహోవా మానవుల వైపు తిరిగెను మరియు వారిని ఏమి అపవిత్ర పరుస్తుందో అనుదానిని గూర్చి చెప్పెను. మానవుని యొక్క అపవిత్రతను గూర్చి మాట్లాడుటకు తార్కికమైన విషయమేమనగా పిల్లలకు జన్మనిచ్చుట. జన్మనిచ్చు ఆ సమయంలో, అపవిత్రత ఏర్పడినది. అయితే, కొంతమంది అనుకున్నట్లు - ఆ అపవిత్రత అనునది నవజాత శిశువుకు కలిగినది కాదు. బదులుగా, అది జన్మనిచ్చిన స్త్రీని ప్రభావితం చేసినది. పిల్లలకు జన్మనిచ్చుటలో తల్లికి కలిగిన అపవిత్రతను గూర్చి మరియు అప్పుడు మరలా పవిత్రపరచబడుటకు ఆమె ఏమి చేయాలి అనుదానిని గూర్చి 12వ అధ్యాయం క్లుప్తంగా వివరిస్తుంది. ఈ వాక్యభాగానికి సంబంధించి అనేక ప్రశ్నలు తలెత్తాయి; అవి వివరణాత్మకమైన ముగింపులో చర్చించబడింది.

### జన్మనిచ్చుట ద్వారా తల్లి యొక్క అపవిత్రత (12:1-5)

**1మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - ఒక స్త్రీ గర్భవతియై మగపిల్లను కనినయెడల ఆమె యేడు దినములు పురిటాలై యుండవలెను. ఆమె తాను ముట్టుదై కడగానుండు దినముల లెక్కనుబట్టి పురిటాలై యుండవలెను. 3ఎనిమిదవ దినమున బిడ్డకు సున్నతి చేయింపవలెను. 4ఆమె తన రక్తశుద్ధికొరకు ముప్పది మూడు దినములుండి తన రక్తశుద్ధి దినములు సంపూర్ణమగు వరకు ఆమె పరిశుద్ధమైన దేనినైనను ముట్టకూడదు, పరిశుద్ధస్థలములో ప్రవేశింపకూడదు. 5ఆమె ఆడుపిల్లను కనిన యెడల ఆమె తాను కడగా ఉండునప్పటి వలె రెండు వారములు పురిటాలై ఉండవలెను. ఆమె తన రక్తశుద్ధి కొరకు అరువదియారు దినములు కడగా ఉండవలెను.**

**వచనములు 1-4.** వాక్యభాగము ప్రారంభమైనప్పుడు, **మోషే** ద్వారా ఇశ్రాయేలీయులతో మాట్లాడుతూ, స్వయంగా **యెహోవా** యొద్ద నుండి వచ్చిన నియమాలు చదువరికి మరలా హామీ ఇచ్చుచున్నవి. ఈ ప్రత్యక్షత అనునది 11:1 మరియు 13:1 చెప్పినట్లు “మోషేకు మరియు అహరోనుకు” బదులు “మోషకు” మాత్రమే ఇయ్యబడినది.

ఈ వాక్యము యొక్క ప్రాథమిక విషయం అనునది యెహోవా సందేశం యొక్క

మొదటి వాక్యంలోనే పరిచయం చేయబడింది. **ఒక స్త్రీ గర్భవతియై . . .**[1] క్రింది చెప్పబడిన నియమాలు అనునవి ప్రసవం అను ప్రత్యేక చర్యకు సంబంధించినవి. ఆ శీర్షిక క్రింద రెండు అవకాశాలున్నాయి, ఎందుకనగా ఆమె ఒక బాలునికి జన్మనివ్వగలదు (12:2-4లో వివరించబడింది) లేదా ఒక బాలికకు జన్మనియ్యగలదు (12:5లో వివరించబడినది).

మగ బిడ్డకు సంబంధించిన నియమం మూడు దశల్లో వివరించబడినది.

*మొదటి దశ.* ఒక **మగ బిడ్డకు** జన్మనిచ్చిన తరువాత, ఆ స్త్రీ **అపవిత్రమగును** (12:2). *ఆమె* అపవిత్రమగునని నియమం చెప్పుచున్నట్లు మనం గమనించవలెను; ఆమె బిడ్డ అపవిత్రమగునని అది *చెప్పుటలేదు.* క్రొత్తగా పుట్టిన బిడ్డ అపవిత్రమని ఈ అధ్యాయంలో ఏది చెప్పుటలేదు లేదా సూచించుటలేదు!

బిడ్డ అపవిత్రమవ్వకుండా ఉండగా, తల్లి - **ఏడు దినముల పాటు** అపవిత్రమగును. ఈ సందర్భములో ఉన్న ఆమె యొక్క అపవిత్రత అనునది తన యొక్క ఋతు కాలానికి సంబంధించిన అపవిత్రత అని నియమం పేర్కొంటుంది (15:19-23 చూడండి). ఆ సమయములో ఆమె తాకినది లేదా ఆమె కూర్చున్నది అపవిత్రమగును.

*రెండవ దశ.* అబ్రాహాముతో ఉన్న నిబంధన ప్రకారము (ఆది. 17:10-13; 21:4), **ఎనిమదవ దినమున**, ఆమె యొక్క మగ బిడ్డకు **సున్నతి** చేయవలెను (12:3). ఈ వచనములో దేవునిచే ఇవ్వబడిన చట్టమును ఆధారము చేసుకుని, మోషే నియమం ఈ విధానమును కొనసాగించమన్నది. ఈ నియమమును అనుసరిస్తూ, నజరేయుడైన యేసు ఎనిమిదవ దినమున సున్నతి పొందెను (లూకా 2:21). సున్నతి పొందుటకు, వైద్యపరంగా, ఎనిమిదవ దినం సరైన సమయముగా గుర్తించబడినది.[2] సున్నతికి ఎనిమిదవ దినం నిర్ణయించిన నియమములో కనిపించు దైవిక జ్ఞానము లేఖనము యొక్క దైవప్రేరణకు ఒక రుజువుగా చూపబడింది.

*మూడవ దశ.* తల్లి **తన రక్తశుద్ధి కొరకు** అదనపు **ముప్పది మూడు దినములు** ఉండవలెను (12:4). "అప్పుడు స్త్రీ తన రక్తస్రావం నుండి శుద్ధీకరించబడుటకు ముప్పది మూడు దినములు వేచియుండవలెను", అని NIV అనువదిస్తున్నది. స్పష్టంగా, ఆ స్త్రీ ఇంకా అపవిత్రమైనదే, ఎందుకనగా ముప్పది మూడవ దినము ముగింపులో మాత్రమే తనను శుద్ధి చేసే యాగం ఆమె మరలా అర్పించవలెను. అయితే, ఆమె జన్మనిచ్చిన తరువాత మొదటి ఏడు రోజులు ఉన్నంత అపవిత్రంగా ఉండదు. ఆమె అపవిత్రత అశుద్ధి చేయునదిగా ఇక ఉండదు; ఇకపై ఆమెను తాకిన వ్యక్తి అపవిత్రపరచబడడు. ఆమె ఇతరులతో సాధారణ సంబంధాలను కొనసాగించవచ్చు, కానీ ఆమె పరిశుద్ధ స్థలములో ప్రవేశించకూడదు లేదా ఆ సమయములో ఆమె బలి అర్పించకూడదు అని పరిమితం చేయబడినంత వరకు ఆమె అపవిత్రంగా మిగిలిపోతుంది (12:4).[3]

**వచనము 5.** ఒక మగ బిడ్డకు జన్మించిన తరువాత ఏమి చేయాలనే దానిని గూర్చి చెప్పిన తరువాత, ఒక **ఆడ శిశువు** యొక్క పుట్టుకను గూర్చిన సూచనలు కూడా యెహోవా ఇచ్చెను. ప్రాథమికంగా, ఆడ శిశువు పుట్టిన తరువాత తల్లి రెండింతలుగా అపవిత్రపరచబడుతుంది (ఒక వారమునకు బదులుగా **రెండు వారాలు**) మరియు పరిశుద్ధమైన వాటిని తాకుటకు మగబిడ్డకు తీసుకున్న కాలం కన్నా రెండింతలు వేచియుండాలి (ముప్పై మూడునకు బదులుగా **అరవై ఆరు** రోజులు) అనునది మినహాయించి నియమాలు అనేవి ఒకే విధంగా ఉన్నాయి.

## తల్లి యొక్క అపవిత్రత తొలగించుటకు అవసరమైన బలులు

## (12:6-8)

**[6]కుమారునికొరకేగాని కుమార్తె కొరకేగాని ఆమె శుద్ధిదినములు సంపూర్తియైన తరువాత ఆమె దహనబలిగా ఒక యేడాది గొఱ్ఱెపిల్లను, పాపపరిహారార్థబలిగా ఒక పావురపు పిల్లనైనను తెల్ల గువ్వనైనను ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు యాజకునియొద్దకు తీసికొనిరావలెను. [7]అతడు యెహోవా సన్నిధిని దాని నర్పించి ఆమె నిమిత్తము ప్రాయశ్చిత్తముచేయగా ఆమె రక్తస్రావ విషయమై ఆమె పవిత్రపరచబడును. ఇది మగపిల్లనుగాని ఆడుపిల్లనుగాని కనిన స్త్రీనిగూర్చిన విధి. [8]ఆమె గొఱ్ఱె పిల్లను తేజాలని యెడల ఆమె రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను దహనబలిగా ఒకదానిని, పాపపరిహారార్థబలిగా ఒక దానిని తీసికొని రావలెను. యాజకుడు ఆమె నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా ఆమెకు పవిత్రత కలుగును.**

**వచనము 6.** ఆమె బిడ్డ బాలుడైన లేదా బాలికైనా, **కుమారుడైనా** లేదా **కుమార్తెయైనా**, జన్మనిచ్చుట ద్వారా తల్లి అపవిత్రమగును మరియు ఆచారపరమైన అపవిత్రతా స్థితిలో ఆమె అనేక దినములు గడపవలెను. ఆ సమయము యొక్క ముగింపులో, ఆమె ప్రత్యక్షపు గుడారములోనికి ఒక బలిని తేవలెను: **దహనబలిగా ఒక యేడాది గొర్రెపిల్లను, పాపపరిహారార్థబలిగా ఒక పావురపు పిల్లనైనను తెల్ల గువ్వనైనను** తేవలెను. సాధారణముగా, "దహన బలి" అనునది "పాపపరిహారార్థబలితో" జత చేయబడినప్పుడు "పాపపరిహారార్థబలి" మొదట చేయవలెను మరియు "దహనబలి" రెండవదిగా చేయవలెను. ఈ వచనములో క్రమము తప్పినప్పటికీ, అర్పణలు అర్పించునప్పుడు సాధారణ క్రమము బహుశా అనుసరించబడేది.

**వచనము 7.** తల్లి కొరకు **ప్రాయశ్చిత్తము చేయుటకు** యాజకుడు బలిని అర్పించవలెను. దీనికి ఫలితమేమనగా తల్లి **తన యొక్క రక్తస్రావ విషయమై ఆమె పవిత్రపరచబడును.**[4] మొదటిగా తల్లి ఎందుకు అపవిత్రురాలిగా చేయబడినదో అనుదానికి కారణం ఈ మాటలు సూచిస్తున్నాయి; ఎందుకనగా "ఆమె రక్తస్రావం వలన." మరియొక మాటలో, బిడ్డ యొక్క జన్మ అనునది దానంతటికి అదే అపవిత్రతను కలుగాజేయదు; బదులుగా, అపవిత్రతకు కారణమేమనగా బిడ్డ పుట్టిన తరువాత ఉన్న రక్తస్రావం. 12:4, 5లోని "ఆమె రక్తశుద్ధి" అనునది అదే ముగింపును సూచిస్తుంది.

**వచనము 8.** ఈ ప్రాయశ్చిత్త బలి కొరకు **గొర్రెపిల్లను తేజాలని** బీద తల్లులకు సహాయాన్ని చేయుటతో ఈ వాఖ్యభాగం ముగుస్తుంది - ఒక తల్లికి గొర్రెపిల్ల తెచ్చేంత స్థోమత లేకపోతే, బదులుగా **ఆమె రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను తేవచ్చును** (బీద ప్రజలు పాపపరిహారార్థబలిగా గొర్రెపిల్లకు బదులు రెండు పక్షులను ఉపయోగించవచ్చని లేవీ నియమాలు చేసిన విధంగానే; 5:7-10 చూడండి). ఒక గొర్రెపిల్ల మరియు ఒక పక్షి తెచ్చిన అదే ఫలితమును ఈ బలులు సాధించగలవు: అవి **ఆమె కొరకు ప్రాయశ్చిత్తము చేయగలవు, మరియు ఆమె పవిత్రపరచ** [బడును].

## 12వ అధ్యాయమునకు సంబంధించి స్పష్టమైన బోధనలు మరియు సమస్యాత్మకమైన ప్రశ్నలు

12వ అధ్యాయములో కొన్ని సత్యాలు స్పష్టముగా బోధించబడినవి. (1) బిడ్డ యొక్క జన్మ అనునది తల్లిని "అపవిత్రపరుస్తుంది." (2) బిడ్డ యొక్క జన్మ అనునది తల్లిని అపవిత్రపరచినప్పటికి, జన్మించిన బిడ్డ అపవిత్రమైనవానిగా పరిగణించబడడు. (3) తల్లిని అపవిత్రపరచునది బిడ్డ యొక్క జన్మ కాదు, కానీ జన్మనిచ్చిన తరువాత వచ్చు "రక్తము." (4) బిడ్డ యొక్క జన్మ కారణముగా అపవిత్రురాలైన తల్లి కొంత సమయము గడిచిన తరువాత మరియు సరైన బలులు అర్పించిన తరువాత పవిత్రురాలవుతుంది.

సులభంగా అర్థమయ్యే ఈ స్పష్టమైన బోధనలకు విరుద్ధముగా, అనేకమైన సమస్యాత్మకమైన ప్రశ్నలు మిగిలియున్నవి.

*మొదటిగా, గర్భస్రావం ఫలితంగా స్త్రీ యొక్క "అపవిత్రత" అనేది పాపమునకు సమానమైనదా అనుదానిని ఈ వాక్య భాగం బోధిస్తుందా?* ఒక స్త్రీ తల్లిగా అగుటయే ఆమెను పాపిని చేస్తున్నదని రెండు విషయాలు సూచిస్తున్నట్లు కనబడుతున్నాయి: (a) ఆమె పవిత్రపరచబడుటకు, ఆమె "పాపపరిహారర్థమైన బలిని" అర్పింపవలెను (12:6, 8); మరియు (b) ఆమె తరుపున అర్పణ చేసిన యాజకుడు ఆమె కొరకు "ప్రాయశ్చిత్తము చేయును" (12:7). బైబిలులో ఇతర స్థలాలో, ఈ నిర్ధారణకు వ్యతిరేకముగా, పిల్లలను కలిగియుండుట అనునది దేవుని యొద్ద నుండి వచ్చిన దీవెన (26:9; ద్వితీ. 28:11; కీర్తనలు 113:9). జన్మనిచ్చుట అనునది పాపమైతే, దేవుడు స్త్రీకి బిడ్డను ఇవ్వడు అనునది వాదించవలసిన విషయం. అంతేగాక, యేసు యొక్క తల్లిదండ్రులు ధర్మశాస్త్రం చెప్పిన బలులను అర్పించారు: "రెండు తెల్ల గువ్వలను మరియు రెండు పావురపు పిల్లలను" (లూకా 2:24).[5] యేసు తల్లి దేవుని కుమారుని, మానవజాతి రక్షకుని లోకానికి తీసుకువచ్చుట ద్వారా పాపం చేసినట్లు ఎవరు గట్టిగా చెప్పుచున్నారు?

అప్పుడు, "పాపపరిహారార్థబలి" మరియు "ప్రాయశ్చిత్తము" అను పదాలు ఎలా వివరించబడినాయి? బహుశా పాక్షికంగా ఈ వచనాల కారణముగా, కొందరు వ్యాఖ్యాతలు మరియు అనువాదకులు (חַטָּאת, చట్టాత్) అను వాక్య భాగములోని హెబ్రీ పదమును "పాపపరిహారార్థబలి"కి బదులు "శుద్ధీకరణ అర్పణ"గా ఉపయోగించుటకు ఇష్టపడుతున్నారు. లేవీయకాండము 12లో చర్చించబడిన ఆచారపరమైన అపవిత్రతకు, "శుద్ధీకరణ" అనునది అవసరమైయున్నది; కానీ ఇతర వాక్యభాగాలలో ఉన్నట్లు, పాపము నుండి శుద్ధి చేయుటకు "శుద్ధీకరణ" అనే పదాన్ని కూడా వాడవచ్చు. అదేవిధంగా, లేవీయకాండము 12:7లోని "ప్రాయశ్చిత్తము" అను పదము, దేవుని నుండి మనుష్యుని వేరుచేసే పాపమును తీసివేయుటకు కాకుండా ఆచారపరమైన అపవిత్రత యొక్క మచ్చను తొలగించుటకు సూచింపవచ్చును. అందువలన, "పాపపరిహారార్థబలి" మరియు "ప్రాయశ్చిత్తము" అను పదాలు

పాపమునకు మరియు దాని పర్యావసానమైన క్షమాపణ యొక్క అర్పణకు సూచింపకూడదు, కానీ ఆచారపరమైన కలుషితాన్ని తొలగించుటకు సూచింపవచ్చు.

మరియొక అవకాశామేమనగా "పాపపరిహారార్థబలి" మరియు "దహనబలి" అనునవి బిడ్డ - పుట్టుటకు సంబంధించిన ఏ పాపము యొక్క ప్రాయశ్చిత్తము కొరకు అర్పింపబడవు, కానీ యెహోవా యొక్క పరిశుద్ధ సేవల నుండి సుదీర్ఘ కాలంగా వేరుచేయబడిన ఒక ఇశ్రాయేలీయుడను తిరిగి పూర్వపు స్థానంలో ఉంచుటకు అర్పింపబడేవి. నలభై లేదా ఎనుబది దినముల అపవిత్రమైన కాలంలో, స్త్రీ పాపము చేసినట్లు భావించబడియుండవచ్చు, కాబట్టి పాపమును తొలగించుకొనుటకు పాపపరిహారార్థబలిని మరియు ఆమెను మరలా యెహోవాకు ప్రతిష్ఠించుకొనుటకు దహనబలిని ఆమె అర్పించుట అవసరమైయున్నది. అప్పుడు అర్పణ ద్వారా వచ్చిన "ప్రాయశ్చిత్తము" అనునది, వాస్తవముగా, బిడ్డ పుట్టుకతో సంబంధము కలిగియున్న "పాపము" యొక్క "క్షమాపణ"తో సమానము కాదు, గాని ఆమె చేసిన నిజమైన పాపాల యొక్క క్షమాపణతో సమానము.

*రెండవదిగా, ఒక బాలుడు పుట్టినదానికన్నా ఒక బాలిక పుట్టినప్పుడు (రెండింతలుగా) యెహోవా అపవిత్రత యొక్క కాలాన్ని ఎందుకు ఎక్కువగా కోరాడు?* ఈ ప్రశ్నకు చాలా జవాబులు ఇయ్యబడినవి. మగబిడ్డ యొక్క సున్నతి అనునది ఒక శుద్ధీకరణ చర్య అని కొందరు సూచించారు. ఎనిమిదవ దినం అది జరిగిన వెంటనే, తల్లి మరలా పవిత్రమవుతుంది. ఆడబిడ్డ సున్నతి పొందదు గనుక, తల్లి ఎక్కువకాలం అపవిత్రంగానే ఉండిపోతుంది.[6] ఒక ఆడబిడ్డ పుట్టినప్పుడు తల్లి ఎందుకు ఎక్కువకాలం అపవిత్రంగానే మిగిలిపోతుంది అనుదానికి మరియొక ఆలోచన ఏమనగా స్త్రీలు అణచివేతకు గురైనవారు గనుక. గుడారము యొక్క సేవలలో స్త్రీలు పురుషుల కన్నా తక్కువగా పాల్గొనటంతో, వారి సేవకు తక్కువ విలువ ఇయ్యబడినది, మరియు అందువలన ఒక ఆడ శిశువు తన తల్లిని ఎక్కువకాలం అపవిత్రురాలుగా చేసినది. కొన్నిసార్లు క్రొత్తగా జన్మించిన ఆడ శిశువు ద్వారా విడుదలయ్యే జననేంద్రియ ఉత్సర్గాలు (యోని రక్తస్రావం) వలన కూడా తల్లి ఎక్కువకాలం అపవిత్రంగా ఉంటుంది అనుటకు ఇంకను మరియొక అవకాశము. అలాంటి పరిస్థితి మరింత అపవిత్రతను సృష్టించకుండా ఉండుటకు నిర్ధారించులాగున, స్త్రీలు వారి యొక్క కుమార్తెలతో పాటు ఎనభై దినములు వారు అపవిత్రంగా ఉండవలెను.[7] ఈ ప్రశ్నకు సంతృప్తికరంగా ఏ సమాధానము లేదు, కాబట్టి ముగింపులో ఎవరికీ జవాబు తెలియదని విద్యార్థి ఒప్పుకొనవలెను.

*మూడవదిగా, ఏ విధంగానైనా ఈ నియమాలు ఎందుకు ఇయ్యబడినవి?* ఇది కేవలం సలహా కాదు, కానీ విధి అని లేఖనభాగం చెప్పుచున్నది: "ఇది మగపిల్లనుగాని ఆడు పిల్లనుగాని కనిన స్త్రీనిగూర్చిన విధి" (12:7). దేవుడు అలాంటి విధిని ఎందుకు ఇచ్చెను?

ఈ వాక్యభాగము స్వయముగా విధిని బిడ్డకు జన్మనిచ్చిన తరువాత ఉన్న రక్తముతో అనుసంధించినది.[8] మిగిలిన చోట్ల, లేవీయకాండము రక్తము యొక్క ప్రాముఖ్యతను గూర్చి మాట్లాడుతుంది.[9] రక్తము అనునది ప్రాణమునకు అవసరమైయున్నది (17:11) అను వాస్తవము, స్త్రీ యొక్క ఋతుచక్రంలో ఉన్నదానివలె (15:19-24) - రక్త ప్రవాహం అనునది ఒక విధంగా అది

గుర్తించబడులాగున తగినంత ప్రాముఖ్యమైనది అని అది సూచింపవచ్చు. ఒకరి శరీరం నుండి రక్తస్రావం అనునది ఆమెను అపవిత్రపరచుటకు దారితీసినది, మరియు ఈ వాస్తవం రక్తం యొక్క ప్రాముఖ్యతను గుర్తించినది. ఒక స్త్రీ ప్రసవ సమయంలో రక్తమును కోల్పోయినప్పుడు ఏదో ముఖ్యమైనది జరిగినట్లు స్త్రీ యొక్క అపవిత్రత స్పష్టం చేస్తుంది. Gordon J. Wenham రక్తము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఈ విధంగా వ్యాఖ్యానించారు:

> . . . రక్తస్రావం లేదా ఉత్సర్గించు శరీరం అనునది సంపూర్ణతను కలిగియుండదు అందువలన అపవిత్రమవుతుంది. రక్తమును కోల్పోవుట అనునది సాధారణ ఆరోగ్యకరమైన జీవితమునకు విరుద్ధముగా, మరణమునకు దారి తీస్తుంది. రక్తం కోల్పోయిన ఎవరైనా సంపూర్ణునిగా కన్నా తక్కువ అయ్యే కనీస ప్రమాదంలో ఉంటాడు మరియు అందువలన అపవిత్రమగును. కాబట్టి రక్తం అనునది ఒకే సమయంలో అత్యంత సమర్ధవంతమైన ఆచార ప్రక్షాళనగా ఉంది ("రక్తము ప్రాయశ్చిత్తము చేయును," 17:11) మరియు అది తప్పు స్థానములో ఉన్నప్పుడు అది అత్యంత కలుషితమైన పదార్ధం కూడా అవుతుంది.[10]

లేవీయకాండము చెప్పుదానికి మరొక అవకాశం అనుబంధం కలిగియుంది. నేటి బైబిలు విద్యార్థి ఆ అవకాశాన్ని అర్థంచేసుకొనుటకు, అపవిత్రంగా మారే భావోద్వేగ ప్రభావాన్ని పరిశీలించవలెను. స్త్రీ అపవిత్రంగా ఉండుట అనునది ఆమెపై అవాంఛనీయమైన కళంకమును ఉంచినదని ఆధునిక పాఠకులు భావిస్తున్నారు. ఎవరూ కూడా, అపవిత్రులుగా పిలువబడకూడదని, నేటి ప్రజలు అనుకుంటారు; అపవిత్రంగా ఉండుట అనునది అవమానకరంగా మరియు సిగ్గుపడేదిగా ఉన్నది. అయితే, పాతనిబంధన కాలంలో ఉన్న అపవిత్రత అనేక కారణాల వల్ల సంభవించేది, మరియు ఒకసారి లేదా ఇంకొకసారి (లేదా బహుశా అనేకసార్లు) ప్రతీ ఒక్కరూ అపవిత్రులవ్వవలసినదే. అపవిత్రత అనగా ఆచారపరమైన అపవిత్రతయే గాని పాపము కాదని ప్రతివారు గ్రహించారు; మరియు దాని చికిత్స సమయం లేదా అసౌకర్యం అనుదానిని కలిగియుండవచ్చు, అది సులువుగా పరిష్కరించబడే ఒక సమస్య. అందువలన, ఒక స్త్రీ అపవిత్రంగా ఉంది అంటే, ఆమె అవమానించబడినది లేదా తక్కువగా ఎంచబడినది అని కాదు.

ఆ సందర్భంలో, స్త్రీ యొక్క అపవిత్రతను వేరే వెలుగులో చూడటం సాధ్యపడుతుంది. తల్లికి అపవిత్రమైనది ఏది? అపవిత్ర స్త్రీని తాకకూడదని చెబుతుంది; మరియు ఆమె కూర్చున్న చోట, ఎవరూ తెలిసి కూర్చునకూడదు అని అర్థము. ఆమె తాకిన వస్తువులు (ఉదాహరణకు, ఇంటిలో సామాను) అపవిత్రమగునని కూడా అర్థం వస్తుంది. వేరొక మాటలో చెప్పాలంటే, ఆమె అపవిత్రత ఏకాంతానికి మొగ్గుచూపుతుంది. ఒక క్రొత్త తల్లికి, ఏకాంతము అనగా ఆమె రోజువారీ జీవితంలో సాధారణ విధుల నుండి విముక్తిపొంది మరియు తన యొక అపవిత్రత పంచుకోని, తన కొత్త బిడ్డతో తన సమయాన్ని గడపుటకు బలవంతము చేయబడుట.

వ్యాధి కలిగించే ప్రజలు మరియి వస్తువుల నుండి ఆమెను నిర్బంధించిన సమయం, క్రొత్త తల్లి యొక్క అపవిత్ర కాలంలో ఎక్కువ భాగమైయున్నది. Don DeWelt

ఈ వీక్షణను అందించారు:

> ప్రసవ సమయంలో పేర్పాటు యొక్క కఠినమైన విధుల కొరకు పరిశుభ్రమైన ఔషధ కారణాలు వెంటనే జ్ఞాపకం వస్తాయి. జన్మించినప్పుడు అత్యధిక మరణాల రేటు దాదాపు ఎల్లప్పుడూ సంబంధము ద్వారా కలుషితముతో ముడిపడి ఉంటుంది. 40 దినాలు బిడ్డను మరియు తల్లిని వేరు చేస్తే మనుగడ కొరకు అవకాశాలు బాగా పెరుగుతాయి.[11]

ఈ కారణము కొరకు, శిశువును గూర్చిన శ్రద్ధ వహించుటకు మరియు "ప్రసవానంతర ఒంటరి కాలంలో మరియు గోప్యతా కాలంలో" క్రొత్తగా జన్మించిన శిశువుతో బంధం కలిగియుండుటకు స్వేచ్ఛ ఇయ్యబడుతుంది.[12] ఈ సమయం అనునది "ఆమె మరలా వెంటనే గర్భం దాల్చకుండా ఉంచుతుంది."[13]

ఈ దృక్కోణం నుండి పరిస్థితి చూస్తే, ఒక ఆడబిడ్డకు (బహుశా ఆమె అబ్బాయి కన్నా బలహీనురాలుగా భావించబడుతుంది) ఒక మగబిడ్డ కన్నా ఎక్కువ అదృష్టం ఉంది ఎందుకనగా ఆమె తన తల్లితో బంధం కలిగియుండుటకు రెండింతల సమయాన్ని కలిగియుంది (ఎనభై రోజులు). ఏదేమైనా, ఈ ఆలోచన సరైనదైతే, ప్రసవించిన తర్వాత ఒక మహిళ యొక్క అపవిత్రత అనునది ఒక ఆశీర్వాదంగా చూడబడుతుంది.[14]

*ముగింపు.* బిడ్డ యొక్క పుట్టుకతో అనుబంధించి అపవిత్రతను గూర్చి నియమాల ద్వారా లేవనెత్తబడిన కొన్ని ప్రశ్నలకు తాత్కాలిక జవాబులు మాత్రమే ఇయ్యబడినప్పటికీ, పాఠకులు మూడు ప్రమాణాలను గుర్తించాలి. (1) అప్పుడు స్త్రీల నుండి ధర్మశాస్త్రం ఏమి కోరినదో నేటి స్త్రీల నుండి అది కోరుటలేదు, ఎందుకనగా మోషే నియమం తొలగించబడినది. (2) పాతనిబంధన కాలంలో దేవుడు ఆయన యొక్క ప్రజల నుండి కోరినది వారి ఉత్తమ ప్రయోజనాల కొరకై ఉన్నది. (3) ఒక తల్లి బిడ్డను ప్రపంచానికి తీసుకువచ్చినప్పుడు గల శ్రేష్టమైన సందర్భాన్ని గూర్చిన దేవుని ఆందోళనను బిడ్డ యొక్క పుట్టుకకు సంబంధించిన నియమాలు సాక్ష్యమిస్తున్నాయి. ఇశ్రాయేలునకు, పుట్టుక సమయం అనునది పవిత్రమైనది, అది ఒంటరితనము మరియు బలిని అర్పించుట ద్వారా గుర్తించబడినది. ఈ వాస్తవం, నేటి శిశుజననం కూడా ఒక చిరస్మరణీయ సందర్భంగా పరిగణించబడాలని (సాధారణంగాచేస్తున్నట్లే) సూచిస్తుంది!

## అన్వయము

### ప్రసవమును గూర్చిన బైబిలు దృశ్యం (అధ్యా. 12)

లేవీయకాండము 12 ప్రసవము గూర్చి చర్చించుచుండగా, ఈ అంశమును గూర్చి నేటి క్రైస్తవులు అర్థంచేసుకోవలసిన అవసరం లేదు. పిల్లలను కనుట అనుదానిని గూర్చి బైబిలు మొత్తంగా ఏమి చెప్పుచున్నది లేదా ఏమి సూచిస్తున్నది?

*శిశువు ప్రసూతి పాపముతో కూడినది కాదు.* అపవిత్రత అనునది తప్పనిసరిగా లేవీయకాండము 12కు అత్యంత సందర్భోచితమైన నైతిక పాపమును సూచింపదు అనే

వస్తువమును Christopher J. H. Wright గట్టిగా చెప్పారు. అతడు ఇలా వ్రాసెను,

> పిల్లలను కనుట అనునది దేవుని యొక్క ఆజ్ఞగా (ఆది. 1:28), ఉత్తమమైన బహుమానముగా (కీర్తనలు 127:3; 128:3-6) మరియు అత్యధికమైన మానవుని సంతోషముగా [పాతనిబంధన] చెప్పే ప్రకారము, ప్రసవం కారణంగా వచ్చిన అపవిత్రత అనునది పాపాన్ని సూచిస్తుంది అని ఊహించడం అసాధ్యం. ఆది. 2:24 ప్రకారము, పరమగీతము ప్రకారము కూడా, భర్త మరియు భార్యల మధ్య లైంగిక సంబంధం అనునది పాపముగా పరిగణించబడలేదు.[15]

పిల్లను కనిన ఇశ్రాయేలీయుల తల్లి అపవిత్రమవుతుంది కానీ పాపి అవ్వదు. గర్భవతి కావడానికి కారణమైన లైంగిక చర్య పాపభరితమైనది కాదు. ఉదాహరణకు, అది పాపముగా ఎప్పుడు చూడబడుతుందంటే, ఆ జంటకు పెళ్లి కాకపోతే, శిశువు యొక్క పుట్టుక పాప పరిణామంగా చూడవచ్చు. ఏదేమైనా, జననం అనునది స్వయంగా పాపం కాదు. చాలామంది వేదాంతులు మరియు వ్యాఖ్యతల దృష్టికి విరుద్ధంగా, జన్మించిన శిశువు పాపము లేనివాడు. “అసలైన పాపము” అను శాపం క్రింద జన్మించినవాడు, ఆదాము యొక్క పాపమును స్వతంత్రించుకొనునని విస్తృతంగా వ్యాపించియున్న నమ్మకం. ఈ స్థానం యొక్క తీవ్ర దృష్టిని “మొత్తం పారంపర్యంగా కలుగు దుర్నీతి” అని పిలుస్తాము మరియు ఇది క్లాసిక్ కాల్వినిజం యొక్క చర్చి మతాధిపతి సిద్ధాంతాలలో ఒకటి. బైబిలు ఈ సిద్ధాంతాన్ని బోధించదు. కీర్తనలు 51:5 ఈ దృక్పథాన్ని బోధించుటకు ఉపయోగించబడేది; కానీ ఈ వచనాన్ని జాగ్రత్తగా పరిశీలించుట ద్వారా, ఇది ఈ స్థానానికి మద్దతు నిచ్చుటలేదని చదువరి చూడగలడు. యేసు ఇలాగు చెప్పెను, “ఆయన శిష్యులు, తీసికొనివచ్చిన వారిని గద్దిం పగా యేసుచిన్నపిల్లలను అటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిదని వారితో చెప్పి” (మత్తయి 19:14). ఈ ప్రకటనతో, చిన్నపిల్లలు ఎన్నడు పాపము చేయువారు మరియు అపవిత్రులు కారు, గానీ పాపములేనివారు మరియు విలువైనవారని ఆయన చెప్పెను.

*ప్రసూతి అనునది గొప్ప దీవెనగా భావించబడినది.* పాపముతో నిండుకొనినది అని భావించబడుట కన్నా, బైబిలులో ప్రసూతి అనునది గొప్ప దీవెనగా పరిగణించబడినది. పిల్లలను కనుటకు సామర్థ్యం లేకపోవుట అనునది గొప్ప విషాదంగా భావించబడినది. ఉదాహరణలు మరియు స్పష్టమైన వాక్యాల ద్వారా ఈ సత్యం బోధించబడినది.

పిల్లలను కనుటను గూర్చి బైబిలు ప్రత్యేకంగా చెప్పు విషయంలో, అత్యంత ఆకర్షణీయమైన భాగాలలో ఒకటి కీర్తనలు 127:3-5లో కనుగొనబడింది:

> కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే యౌవనకాలమందు పుట్టిన కుమారులు బలవంతుని . . . చేతిలోని బాణములవంటివారు. వారితో తన అంబులపొది నింపుకొనినవాడు.

శిశుజననం గూర్చిన అనేక ఉదాహరణలు ఉదహరించబడినవి మరియు పిల్లలను కనుట అనునది దీవెనకరమైన మరియు సంతోషకరమైన సంఘటన, మరియు దీనికి దేవుడే బాధ్యత కలిగినవాడు. వీటిలో కొన్నింటిని మనం పరిశీలన చేద్దాం.

ఇస్సాకు యొక్క పుట్టుక. అబ్రాహాము దాదాపు వంద సంవత్సరాలు గలవాడు అయినప్పటికీ తనకు శారా ద్వారా కుమారుడు కలుగుతాడని దేవుడు అతనికి వాగ్దానం చేసెను. దేవుడు వాగ్దానం చేసినది విశ్వసించుటకు శారాకు కష్టమాయెను. ఆమెకు ఎనభై సంవత్సరాల చివరిలో కూడా దేవుడు కుమారుడను ఇస్తాను అన్నది ఆమెకు ఒక హాస్యంగా అనిపించి, ఆమె నవ్వినది. అయితే, ఆమె తొంభై సంవత్సరాల వయస్సు కలిగినప్పుడు, ఇస్సాకుకు జన్మనిచ్చెను! అప్పుడు ఆమె ఇలా చెప్పినది, "అప్పుడు శారా దేవుడు నాకు నవ్వు కలుగజేసెను. వినువారెల్ల నా విషయమై నవ్వుదురనెను" (ఆది. 21:6). ఒక కొడుకుకు జన్మనిచ్చుటలోని అవకాశం అనునది ఆనందకరమైన సందర్భం!

ఓబేదు యొక్క పుట్టుక. బోయజు మరియు రూతు వారి యొక్క కుమారుని కనినప్పుడు, వాడి పుట్టుక బెత్లెహేములో సంతోషమును కలిగించినది. అప్పుడు ఆ పట్టణములోని స్త్రీలు ఆ మగబిడ్డకు అవ్వయైన, నయోమికి అభినందన తెలిపి, ఇలా చెప్పారు, "అప్పుడు స్త్రీలుఈ దినమున నీకు బంధువుడు లేకుండ చేయని యెహోవా స్తుతినొందుగాక; ఆయన నామము ఇశ్రాయేలీయులలో ప్రకటింపబడునుగాక. నిన్ను ప్రేమించి యేడుగురు కుమారులకంటె నీ కెక్కువగానున్న నీ కోడలు ఇతని కనెను; ఇతడు నీ ప్రాణము నోదార్చి ముసలితనమున నీకు పోషకుడగునని నయోమితో చెప్పిరి" (రూతు 4:14, 15). ఒక బిడ్డ యొక్క పుట్టుక అనునది తన తాతలకు సంతోషము తెచ్చుటకు కారణమగును!

సమూయేలు యొక్క పుట్టుక. హన్నాకు "పిల్లలులేకపోయిరి," "యెహోవా ఆమెకు సంతులేకుండచేసెను" (1 సమూ. 1:2, 5). ఆమె భర్తయైన ఎల్కానాకు మరియొక భార్య కుమారులను, కుమార్తెలను కనినప్పటికి, హన్నాను ఎక్కువగా ప్రేమించిన సందర్భం ఇది. పిల్లలను కనుటలోని కలిగియున్న అసమర్ధత వలన హన్నా చాలా బాధపడినది (వాస్తవానికి ఎల్కానా యొక్క మరియొక భార్య ఆమెను రెచ్చగొట్టేది), కాబట్టి యెహోవా తన గర్భము తెరువవలెనని ఆమె ప్రార్థించినది. యెహోవా ఆమె ప్రార్ధనకు జవాబునిచ్చి, సమూయేలు జన్మించెను (1 సమూ. 1:20). హన్నా ప్రార్థించుట ద్వారా ఇలా ప్రతిస్పందించెను, "యెహోవాయందు సంతోషించుచున్నది. యెహోవాయందు నాకు మహా బలముకలిగెను" (1 సమూ. 2:1). యెహోవా చివరకు ఆమెకు బిడ్డనిచ్చినందుకు ఆమె సంతోషించినది![16]

బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పుట్టుక. జెకర్యా మరియు ఎలీసబెతు నీతిమంతులని, "ఎలీసబెతు గొడ్రాలైనందున వారికి పిల్లలు లేకపోయిరి; మరియు వారిద్దరు బహు కాలము గడచిన (వృద్ధులైరి). అని క్రొత్తనిబంధన చెప్పుచున్నది (లూకా 1:7). అప్పుడు నీవు మరియు ఎలీసబెతు ఒక కుమారుని కందురు మరియు ఆ బిడ్డకు "యోహాను" అని పేరు పెట్టవలెను అని చెప్పుటకు ఒక దూత జెకర్యాకు ప్రత్యక్షమైనది (లూకా 1:13). మరియు "నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును; అతడు పుట్టినందున అనేకులు సంతో షింతురు" అని కూడా దూత చెప్పెను (లూకా 1:14). ఎలీసబెతు గర్భము ధరించినప్పుడు "మనుష్యులలో [ఆమె యొక్క] అవమానమును తీసివేయబడినందున" ఆమె సంతోషించెను (లూకా 1:25). యోహాను పుట్టినప్పుడు, లూకా ఇలా చెప్పెను, "అప్పుడు ప్రభువు ఆమెమీద మహాకనికరముంచె

నని ఆమె పొరుగువారును బంధువులును విని ఆమెతో కూడ సంతోషించిరి" (లూకా 1:58). బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పుట్టుక సంతోషమునకు కారణము దయచేసెను!

యేసు యొక్క పుట్టుక. నిజంగా, సంతోషాన్ని దయచేసిన పిల్లల యొక్క పుట్టుకలలో గొప్ప ఉదాహరణ బెత్లెహేములో యేసు యొక్క పుట్టుక. కన్యయైన మరియ గర్భములో ఆయన పుట్టినప్పుడు, దూత ఇలా చెప్పెను, "ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయు చున్నాను" (లూకా 2:10). అప్పుడు దూతలు ఇలా పాడుతూ సంతోషించాయి, "సర్వోన్నత మైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగునుగాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను" (లూకా 2:14). మరియ యేసు యొక్క తల్లి అయినప్పటికీ, శుద్ధిచేసుకొను దినములు గడిచినప్పుడు, ధర్మశాస్త్రం ప్రకారం ఉన్న బలులను అర్పించెను (లూకా 2:22), యేసు యొక్క దైవత్వాన్ని విశ్వసించిన ఒకడు ఆయన జననం అనునది ఏ పాపమును కూడుకొని లేదని వాడు చూచును. అదేవిధంగా, ఏ బిడ్డ యొక్క పుట్టుకైనా తల్లిని ఏదో ఒక విధంగా పాపిని చేస్తుంది అని చెప్పుట అసాధ్యం.

*శిశుజననం అనునది ఒక ముఖ్యమైన సందర్భంగా గుర్తించబడాలి.* అపవిత్రతను గూర్చి ప్రత్యేకమైన శాసనమును అవసరపెట్టుటకు ఒక బిడ్డ యొక్క జననం తగినంత ముఖ్యమైనదని దేవుడు పరిగణించినట్లు లేవీయకాండము 12లో, మనం నేర్చుకుంటాం. యుగాల మొత్తంలో, శిశు - జననం అనునది చాలా ముఖ్యమైనదిగా గుర్తించబడినది, మరియు బహుమతులు, అభినందనలు సంతోషం తెచ్చే సంఘటనగా గుర్తించబడినది. శిశువు యొక్క జననం ప్రత్యేకంగా పరిగణించుట సరైనదే అని లేవీయకాండములో దేవుని యొక్క ఉదాహరణ సూచిస్తుంది. పిల్లలు దేవుని యొక్క బహుమానమని తెలుసుకొని, సగటు వ్యక్తికన్నా బహుశా క్రైస్తవులు, ఎక్కువమంది పిల్లలను కనవలెను. ఈ లోకములో ఎప్పటికి జీవించుటకు ఒక ఆత్మను తీసుకువచ్చుటలో తల్లి, తండ్రి దేవునితో సహకరించారు! ఆ వాస్తవాన్ని గమనించాలి, గుర్తుంచుకోవాలి, ప్రసారం చేయాలి, జ్ఞాపకం చేసుకోవాలి!

ప్రతీ వారు శిశుజననమునకు విలువ ఇవ్వరు. కొన్నిసార్లు బిడ్డ అవసరంలేని తల్లి గర్భాన్ని ఉద్దేశపూర్వకముగా రద్దు చేసుకొనే, లేదా పుట్టబోయే బిడ్డను చంపుటకు గల చర్యయైన ప్రేరేపిత గర్భస్రావాన్ని చేయించుకుంటుంది. పిల్లల సంక్షేమాన్ని గూర్చి ఎలాంటి బాధ్యత లేకుండా చాలామందిని కలిగియుండుట ద్వారా వారు పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోరు అని ఇతరులు సూచిస్తున్నారు. సమాజం ఏమనుకున్నా, ప్రసవసంబంధమైన అద్భుత ప్రక్రియలో అటువంటి చౌకికతనాన్ని దేవుడు మెచ్చడు.

*పిల్లలను కనుట అనునది తల్లిదండ్రులపై భారీ బాధ్యతను పెడుతుంది.* తల్లిదండ్రులకు ముఖ్యమైన బాధ్యతలు కలవని బైబిలులోని మిగతా భాగం స్పష్టం చేస్తుంది.

మొదటిగా, పిల్లలను ఉత్పత్తి చేసేవారికి లేఖన సంబంధమైన కుటుంబాలను ఏర్పాటు చేసే బాధ్యత ఉన్నది - అదేమనగా, తల్లి, తండ్రి మరియు పిల్లలు ఉన్న కుటుంబాలు. నేడు, అలాంటి కుటుంబ విభాగాలు తక్కువగా కనిపిస్తున్నాయి.

ఇప్పటికే, అమెరికాలో దాదాపు సగం మంది పిల్లలు ఒంటరి తల్లులకు జన్మించారు. మన పిల్లలకు ఒక ముఖ్యమైన బాధ్యత కలదు ఏమనగా, సాధ్యమైనంత వరకు, మన పిల్లలు తల్లి మరియు తండ్రిని కలిగియుండేటట్లు చూచుకొనవలెను.

రెండవదిగా, తల్లిదండ్రులు వారి పిల్లలను సంరక్షించాలి, ముద్దతు నివ్వాలి మరియు శ్రద్ధ వహించాలి. వారు వారిని బోధించాలి, సరైనది చేయుటకు వారికి బోధించాలి, దేవుని వాక్యమును వారికి బోధించాలి, క్రైస్తవులుగా ఎదిగి పరలోకము వెళ్ళుటకు వారికి సహాయం చేయాలి! ప్రతి తల్లిదండ్రి యొక్క ప్రధాన ప్రాధాన్యత "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుట"యై యుండవలెను (ఎఫెసీ. 6:4).

పిల్లలను ఈ లోకములోనికి తెచ్చుట అనునది వారు ఎప్పుడు అనుభవించని ఒక గొప్ప దీవెనగా మరియు వారు ఎప్పుడూ తీసుకొని ఒక గొప్ప బాధ్యతగా ఒక భార్య మరియు భర్త అంగీకరించవలెను. లేవీయకాండము 12లో దేవుడు దాని యొక్క ప్రాముఖ్యతను గుర్తించినట్లే, నేడు, మనం సంఘాలుగా లేదా వ్యక్తులుగా దానియొక్క ప్రాముఖ్యతను గుర్తించాలి - మరియు దాని ప్రకారము చేయాలి.

---

సూచనలు

[1]"జన్మనిచ్చుట" (זָרַע, *జర*) అనుదానికి అక్షరాలా అర్థము ఒక విత్తనమును ఉత్పత్తి చేయుట. [2]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 134-35. [3]"పరిశుద్ధముగా" వర్గీకరించబడిన భోజనమును తినుటకు కూడా ఆమె నిరోధించబడింది ఎందుకనగా అది యాజకులకు ఇవ్వబడుతుంది మరియు ఒక బలిగా అది ఆవరణములోనికి తేబడుతుంది. [4]ఆమె యొక్క రక్త "ప్రవాహం" (מָקוֹר, *మకోర్*) అనుదానికి అక్షరాలా అర్థం ఆమె యొక్క రక్తపు "ఊట." [5]యోసేపు మరియు మరియ రెండు పక్షులను అర్పించిరి అను వాస్తవము వారు ధర్మశాస్త్రమును అనుసరించుటలో జాగ్రత్తగా ఉన్నారు మరియు "పేద" ప్రజలుగా వర్గీకరించబడినవారిలో వారు కూడా ఉన్నారు అనువాటిని చూపుతుంది. [6]అయితే, పుట్టిన బిడ్డను శుద్ధిచేయుటకు, లేదా స్పష్టముగా మగబిడ్డ యొక్క తల్లిని శుద్ధిచేయుటకు సున్నతితో ఏ విధమైన సంబంధము ఉన్నట్లు ఈ లేఖనభాగం గాని ఇతర లేఖనభాగాలుగాని సూచించడంలేదు. [7]ఇవి మరియు ఇతర అవకాశాలు క్రింద చెప్పబడినవాటిలో చర్చించబడినవి Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 89, n. 204; Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 222-23; Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 188. [8]"ఈ నియమ నిబంధనల మొత్తానికి సూత్రము రక్త ప్రవాహమే. నెలవారిగా వచ్చే రక్తస్రావానికి సంబంధించి నిబంధనలు ఉన్నట్లే (లేవీ. 15), కాబట్టి పుట్టుక తరువాత వచ్చే రక్తస్రావానికి సంబంధించిన అసాధారణమైన నియమాలు ఉన్నాయి (12:4)," అని Richard N. Boyce వ్రాసారు. (Richard N. Boyce, *Leviticus and Numbers*, Westminster Bible Companion [Louisville: Westminster John Knox Press, 2008], 44.) [9]జీవించే జీవులను "పవిత్రం"గా మరియు "అపవిత్రం"గా వర్గీకరించే విభజన రక్తమునకు సంబంధించినది కావచ్చు. పవిత్రమైన జంతువులు అనునవి శాకాహారులు. మాంసాహారులు మరియు వేటినైనా తినగలిగే జంతువులు

(ఇతర జీవులను తినేవి) అనునవి అపవిత్రమైనవి. అదేవిధంగా, ముందు సూచించినట్లు, అపవిత్రమైన పక్షులు అనునవి ఎక్కువగా "మాంసం తినేవి" అని చెప్పవచ్చు. చేపను గూర్చి అదే విషయము చెప్పుట అనునది కష్టతరము, ఎందుకనగా బహుశా చేపలన్నీ ఇతర జీవులను తింటాయి; కానీ బహుశా అపవిత్రమైన చేపలు అనునవి చచ్చిన వాటిని తింటాయి. అదేవిధంగా, మనుష్యులు, ఇతర ప్రాణుల రక్తం మీద నివసించే దోమలు, బోరువులు, పేలు మరియు ఇతర కీటకాలు అపవిత్రమైనవిగా గుర్తించబడతాయని పేర్కొంటే తప్ప, రక్తమును తినుట అనునది జీవిని అపవిత్రపరుస్తుంది అను నియమమును కీటకాలకు అనువర్తించుట అనునది కష్టము. [10]Wenham, 188.

[11]Don DeWelt, *Leviticus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 191. [12]Wright, 139. [13]John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 170. [14]ఈ అవగాహనా Boyceకు విరుద్ధంగా ఉన్నది, అతడు ఇలా చెప్పెను, ఈ అధ్యాయం ఒక వ్యతిరేక స్త్రీవాదిచే వ్రాయబడినది అని సూచిస్తూ, "మహిళా గాత్రాలు సమానంగా చెప్పబడినట్లైతే, లేవీయకాండం 12 అనేది వ్యత్యాసముగా ఉండేది." (Boyce, 44). మహిళలకు విరుద్ధంగా వివక్షత చూపుటకు బదులుగా, ఈ నియమాలు స్త్రీలకు అనుకూలంగా కూడా చూడవచ్చు. [15]Wright, 139. [16]దైవిక కలుగుబాటుతో పరిష్కరించబడిన గొడ్డుతనం యొక్క మరియొక సందర్భం ప్రవక్తయైన ఎలీషా ఆమెకు బిడ్డనివ్వమని స్పష్టముగా దేవుని నడిగిన సందర్భములో బిడ్డను కనిన షూనేమియ స్త్రీ యొక్క కథలో మనం కనుగొంటాము (2 రాజులు 4:8-17).